# మాంటెస్క్యూ (1689-1755)

## (MONTESQIEU - 1689-1755)

# అధికార పృథ:క్కరణ సిద్ధాంతం

## (అధికార విభజన సిద్ధాంతం)

**THE THEORY OF SEPERATION OF POWERS**

**B.A. First Year - 2nd Semester**

**Political Science**

**MAHESWARA REDDY SURAVARAM,**
M.A., B.Ed., SET.,
LECTURER IN POLITICAL SCIENCE
GOVT. DEGREE COLLEGE
SRISAILAM PROJECT
KURNOOL DIST.518102

మాంటెస్క్యూ జనవరి 18,1689 లో ఫ్రాన్స్‌లోని చాటేలా బ్రూడు లో జన్మించాడు. ఫిబ్రవరి 10,1755 లో పారిస్ లో మరణించాడు.



**ప్రభుత్వాంగాలు :-**

1. శాసన నిర్మాణ శాఖ.
2. కార్యనిర్వాహక శాఖ.
3. న్యాయ శాఖ.

## పరిచయం:

రాజనీతి శాస్త్రంలో అధికార పృథఃక్కరణ సిద్ధాంతం లేదా అధికారాల విభజన సిద్ధాంతమును ముఖ్యమైన సిద్ధాంతంగా పేర్కొనవచ్చు. రాజ్యానికి ప్రభుత్వం చాలా ముఖ్యమైన అంగం. ప్రభుత్వం రాజ్య ప్రతినిధిగా బాధ్యతలను నిర్వహిస్తుంది. ప్రభుత్వానికి శాసన శాఖ, కార్యనిర్వాహక శాఖ, న్యాయ శాఖ అనే మూడు అంగాలు ఉంటాయి. ప్రభుత్వాంగాలు తమ అధికార పరిధులను అతిక్రమించకుండా, ఒక శాఖ మరొక శాఖ అధికారాలలో జోక్యం చేసుకోకుండా ఉండాలనే దానినే అధికార పృథఃక్కరణ సిద్ధాంతమని అంటారు. దీనిని 17వ శతాబ్దానికి చెందిన మాంటెస్క్యూ 1748వ సం॥లో "The Spirit of Laws" అనే గ్రంథములో వివరించాడు. అధికార దుర్వినియోగాన్ని అరికట్టి వ్యక్తుల స్వేచ్ఛను పరిరక్షించటం ఈ సిద్ధాంతం ప్రధాన లక్ష్యము.

## అధికార పృథఃక్కరణ - చారిత్రక ఆధారాలు :

1. రాజనీతి శాస్త్ర పితామహుడు అరిస్టాటిల్ పాలిటిక్స్ అనే గ్రంథం లో అధికార పృథఃక్కరణ సిద్ధాంతంను మొదటగా ప్రస్తావించాడు.
2. ప్రాచీన రోమన్ రాపబ్లిక్ చెందిన పొలిబియస్, సిసిరోలు రోమన్ రాజ్యాంగం లో పొందుపరిచిన "నిరోధాలు - సమతుల్యాలు" **(Checks and Balances)** ను సమర్ధించారు.
3. ఫ్రాన్స్‌కు చెందిన జీన్ బోడిన్ కార్యనిర్వాహక శాఖ నుండి న్యాయవ్యవస్థను వేరు చేయవలసిన ఆవశ్యకతను చర్చించాడు.
4. ఇంగ్లాండుకు చెందిన జాన్‌లాక్ **"Two Treatises on Civil Government"** అనే గ్రంథంలో అధికార పృథఃక్కరణను చర్చించాడు.

## మాంటెస్క్యూ అధికార పృథఃక్కరణ సిద్ధాంతం :

ఈ సిద్ధాంతాన్ని 1748 లో మాంటెస్క్యూ **"The Spirit of Laws"** (ది స్పిరిట్ ఆఫ్ లాస్) అనే గ్రంథంలో వివరించాడు. 17,18వ శతాబ్దాల మధ్య కాలంలో ఫ్రాన్స్, ఇంగ్లాండు దేశాల్లోని రాజకీయ పరిస్థితులు ఇతనిపై ఎక్కువ ప్రభావాన్ని చూపించాయి.

మాంటెస్క్యూ 14వ లూయీ (1661-1715) పరిపాలన కాలంనకు చెందినవాడు. ఫ్రాన్స్ చక్రవర్తి 14వ లూయీ శాసన, కార్యనిర్వాహక న్యాయాధికారాలను తన ఆధీనంలో ఉంచుకొని నిరంకుశంగా పరిపాలించేవాడు. నేను రాజ్యం **(I am the State)** అని ప్రకటించుకున్న ఘనుడు. మాంటెస్క్యూ 1726లో బ్రిటన్‌లో పర్యటించాడు. ఫ్రాన్స్ ప్రజలకంటే బ్రిటీష్ ప్రజలు ఎక్కువ స్వేచ్ఛను అనుభవిస్తూ ఉండటాన్ని గమనించాడు. బ్రిటన్‌లోని రాజ్యాంగబద్ధమైన రాజరిక పాలనను, ఫ్రెంచ్ (14 వ లూయీ) నిరంకుశ రాజరిక పాలనతో పోల్చి పరిశీలించాడు. బ్రిటన్‌లో ప్రభుత్వాంగాల మధ్య ఎలాంటి సంబంధము లేకుండ అధికారాల విభజన జరిగి స్వతంత్ర ప్రతిపత్తి కలిగి ఉన్నట్లు గుర్తించాడు.

**సిద్ధాంత వివరణ :**

ప్రజలు స్వేచ్ఛను అనుభవించడానికి అధికార పృథ:క్కరణ అవసరమని వాదించిన మాంటెస్క్యూ వివరణ ఇచ్చాడు.

**1) శాసన, కార్యనిర్వాహక అధికారాలు :**

శాసనాలను రూపొందించే అధికారం వాటిని అమలు పరచే అధికారం రెండూ ఒక్కరిచేతులలో ఉండరాదు. అలా ఉన్నట్లైతే వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలుగుతుంది.

**2) న్యాయ, కార్యనిర్వాహక అధికారాలు :**

ఒక వ్యక్తి లేదా ఒక సంస్థ చేతిలో ఉండరాదు.

**3) శాసన, న్యాయాధికారాలు :**

ఒక వ్యక్తి లేదా సంస్థ చలాయించినట్లయితే వ్యక్తికి రక్షణ ఉండదు. కావున రెండు అధికారాలు వ్యక్తి లేదా సంస్థ చేతిలో కేంద్రీకృతం కారాదు.

వ్యక్తి స్వేచ్ఛ పరిరక్షణకు పరిపాలనలో నియంతృత్వ పోకడలను అరికట్టుటకు అధికారాలను శాసన, కార్యనిర్వాహక, న్యాయాధికారములుగా విభజించి వాటిని మూడు స్వతంత్ర అధికార వ్యవస్థలకు అప్పగించాలని మాంటెస్క్యూ తన సిద్ధాంతములో వివరించాడు.

**అధికార పృథ:కరణ సిద్ధాంత ముఖ్య లక్షణాలు :**

1) ప్రభుత్వాంగాల మధ్య అధికార విభజన : శాసన, కార్యనిర్వాహక, న్యాయ శాఖల మధ్య అధికారాలు సక్రమంగా విభజింపబడాలి.

2) రాజ్యాధికారాలు వికేంద్రీకరించబడాలి : పరిపాలనలో నిరంకుశుత్వాన్ని అరికట్టడానికి, వ్యక్తి స్వేచ్ఛను కాపాడటానికి ప్రభుత్వాంగాల మధ్య అధికార వికేంద్రీకరణ జరగాలి.

3) ప్రభుత్వాంగాల అధికార పరిధి నిర్దేశించబడాలి : ఒక శాఖ ఇంకొక శాఖ అధికారాల్లో జోక్యం చేసుకోకుండా స్వతంత్రంగా వ్యవహరించుటకు అధికార పరిధిని నిర్దేశించాలి.

**ప్రయోజనాలు :**

1) ప్రభుత్వ అధికారాలపై నియంత్రణ
2) ప్రభుత్వాంగాలలో ప్రతిదానికి గుర్తింపు
3) వ్యక్తి స్వేచ్ఛకు రక్షణ
4) న్యాయ వ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తి
5) ఆధునిక రాజ్యాలకు అనువైనది

**విమర్శ :**

1) ప్రభుత్వాంగాలను సంపూర్ణంగా వేరు పర్చడం సాధ్యంకాదు.

2) శాసన వ్యవస్థకు ఉన్నతాధికారం కలదు.

3) పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి వ్యతిరేఖం.

4) పరిపాలనలో ప్రతిష్టంభనలు.

5) అధికార విభజన లేనప్పటికి స్వేచ్ఛను కాపాడవచ్చు.

6) ఇంగ్లాండులో అధికార విభజన లేదు.

**ముగింపు :**

అధికార పృథ:క్కరణ సిద్ధాంతానికి ప్రజాస్వామ్య రాజ్యాలలో ప్రాధాన్యత కలదు. ఈ సిద్ధాంతాన్ని బ్లాక్‌స్టోన్, హామిల్టన్ మొదలగు రచయితలు సమర్థించారు.

ధన్యవాదములతో........

సురవరం మహేశ్వరరెడ్డి